GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 22-9-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





# ధరణి ముసుగులో పన్నెండు ఎకారలకు టోపీ

## అప్పటీ అధికార పార్టీ అండదండలతో, గుట్టల భూమికి టోపీ..!?

- రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్.. కలెక్టర్ కండ్లు కప్పి పట్టా మార్చిడి..!?
- అప్పటి తహసీల్దార్ నిర్వాహకం.. లక్షల రూపాయలు చేతులు మార్పిడి.!?
- తెల్ల ఖద్దర్ వెనుక నల్లదందా.. రెవెన్యూ సిబ్బంది చేతివాటంతో ఫైల్ ముందుకు..!?
- రాజయ్య భూములతో కోట్లకు పడగెత్తిన పె(గ)ద్దలు.!?
- మల్లీ తెర మీదికి వస్తున్న డబుల్ రిజిస్ట్రేషన్ పైరవీలు.. అధికారుల అడ్డతలతో ఆగిన ఫైల్స్..!?

6లో

# ఆసుపత్రి పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తిచేయాలి.

### కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా: ఉత్తంకుమార్ రెడ్డి



కోదాడ సెప్టెంబరు 21( క్రైమ్ మిర్రర్)

కోదాడ : ప్రైవేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ లో నాణ్యమైన వైద్యం ప్రజలకు అందాలన్నదే నా కోరిక.అని భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రి పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. తన హయాంలో

మిగతా 2లో

# మహిళా భవనం.. ఊట బావుల ప్రారంభోత్సవం..

### మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

2లో

# గాజులరామారంలో ఉద్రిక్తత..

## కూల్చివేతలపై బస్తీవాసుల రాళ్లదాడి

- గాజులరామారం సర్వే 307లో కూల్చివేతలు
- హబీబ్ నగర్‌లో జెసిబీలపై రాళ్ల దాడి
- పోలీసు అధికారితో పాటు పగిలిన జెసిబి అద్దాలు
- దాడికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



గాజులరామారం పరిధిలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రభుత్వ సర్వే నంబర్ 307లో కూల్చివేతలు చేపట్టిన హైడ్రా అధికారులు, సిబ్బందిపై స్థానికులు తీవ్ర ప్రతిఘటనకు దిగారు. దేవేంద్ర నగర్, బాలయ్య నగర్, హబీబ్ నగర్ కాలనీల్లో కూల్చివేత చర్యలు కొనసాగుతున్న సమయంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. హబీబ్ నగర్‌లో కూల్చివేతలకు వచ్చిన అధికారుల బృందం, జెసిబీలపై బస్తీ వాసులు రాళ్ల దాడి చేశారు. ఈ దాడిలో బందోబస్తు కోసం అక్కడికి చేరిన పోలీసులు కూడా గాయపడ్డారు. జెసిబీల అద్దాలు పగిలిపోయాయి. ఉద్రిక్తత పెరగడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమై, దాడికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కూల్చివేతలపై స్థానికుల అసంతృప్తి, అధికారుల చర్యలు, రాళ్ల దాడి కలిపి గాజులరామారం పరిధి ఉద్రిక్త వాతావరణంలో మునిగిపోయింది.

# మహిళా భవనం.. ఊట బావుల ప్రారంభోత్సవం..

**చౌటుప్పల్, సెప్టెంబర్ 21, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో నీటి ఎద్దడి నివారించడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) వారి సహకారంతో రూ. 60 లక్షల నిర్మాణ వ్యయంతో అభివృద్ధి చేసిన రెండు ఊట బావులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ యాజమాన్యం సహకారంతో పారిశ్రామిక పార్కులో ఒకటి, దండు మల్కాపురం గ్రామంలో మరొక ఊట బావిని అభివృద్ధి చేశారు. ఈ ఊట బావుల నిర్మాణానికి సహకరించిన ఐఓసీఎల్ సిబ్బందికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. అనంతరం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

**మహిళా భవనానికి ప్రారంభోత్సవం**

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో రూ. 10 లక్షలు వెచ్చించి నిర్మించిన మహిళా భవనాన్ని ఆదివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్



ఉబ్బు వెంకటయ్య, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ తీసిన ప్రాణం

**కొంగాల జలపాతంలో పడి యువకుడు గల్లంతు**



తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. జలపాతాలు సైతం ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జలసవ్వడులు వింటూ సేదతీరేందుకు పర్యాటకులు క్యూ కడుతున్నారు. అయితే అజాగ్రత్త కారణంగా విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొంగాల జలపాతం వద్ద విషాదం చోటుచేసుకుంది. జలపాతంలో పడి యువకుడు గల్లంతయ్యాడు. సెల్ఫీ తీసుకోడానికి జలపాతం దగ్గర కి వెళ్లి జారీ పడి యువకుడు మృతి చెందాడు. గల్లంతు అయినా యువకుడు మహేశ్విన్ హైదరాబాద్ ఉప్పల్ కి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అనుమతి లేకున్నా ఉదయాన్నే జలపాతం వద్దకు వెళ్లారు 8 మంది స్నేహితులు.. ఈ క్రమంలో ప్రమాదబారిన పడ్డాడు. దుసలపాటి జలపాతం వద్ద గల్లంతయిన యువకుడి కోసం రెస్క్యూ టీంతో గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. యువకుడు గల్లంతవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# వాయుపురి కాలనీలో అగ్నిప్రమాదం.. వృద్ధుడు మృతి..!

హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ వాయుపురి కాలనీలో అగ్నిప్రమాదం సంభవించింది. నెక్సా కారు షోరూమ్ సమీపంలోని ఒక ఇంట్లో ఆదివారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కారణంగా మంటలు చెలరేగాయి. మంటలు అంటుకోవడంతో వృద్ధుడు మృతి చెందాడు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే కాలనీ వాసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. నిమిషాల్లోనే ఫైరింజన్‌తో వాయుపురికి చేరుకున్నారు సిబ్బంది. ఘటనా స్థలంలో వ్యాపించిన మంటల్ని ఆర్పేశారు. దాంతో.. అందరూ ఊపిరిపీల్చుకున్నారు. మంటలు అంటుకొని కాలిన గాయాలతో మృతి చెందిన వృద్ధుడి వివరాలు తెలియాల్సి ఉంది.



# తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు

హన్మకొండ: తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు ఘనంగా మొదలయ్యాయి. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో హనుమకొండ వేయి స్తంభాల ఆలయం వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మంత్రులు భట్టి విక్రమార్క జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పూలనే దైవంగా పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. రంగురంగుల పువ్వులతో మహిళలు బతుకమ్మలు పేర్చారు. ఈ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క బతుకమ్మ పాటపాడి ఆకట్టుకున్నారు. మరోవైపు తెలంగాణ భవన్, ఖమ్మం, నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.





# ఆసుపత్రి పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తిచేయాలి.

(మొదటి పేజీ తరువాయి)

పీహెచ్సీగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకలుగా విస్తరించడంలో కీలక పాత్ర పోషించానని తన హయాంలోనే మరల వంద పడకలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు సిటీ స్కాన్లు మంజూరు అయితే అందులో రెండు కోదాడ, హుజూర్నగర్ ఆసుపత్రుల్లోనే ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసు రూమ్ లో ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. 50 కోట్లతో జవహర్ నవోదయ విద్యాలయంతో పాటు చిలుకూరులో 250 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్స్ స్కూల్ మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో దయాలసిస్ కు అదనంగా మరొక ఐదు బెడ్లు మంజూరు చేయడంతో పాటు రేడియాలజిస్ట్, సిటీ స్కాన్ టెక్నీషియన్. శానిటరి స్టాఫ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, హాస్పిటల్ సూపరిండెంట్లు దశరథ నాయక్, ప్రవీణ్ కుమార్, అన్ని శాఖల అధికారులు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 21 :** తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాటం చేసిన మహానుభావుడు, రాష్ట్ర తొలి అసెంబ్లీ స్పీకర్ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ టూ టౌన్ బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా టూ టౌన్ బీజేపీ అధ్యక్షులు పెద్ద బోయిన వీటి యాదవ్ మాట్లాడుతూ..కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం నవాబుకు తలవంచని యోధుడు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దూరదృష్టి గల నాయకుడు. తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన ఆశయాలను నెరవేర్చుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గుండ్లపల్లి శ్రీకాంత్, భాషాపాక శంకర్, నర్సింగ్ గోజు భరత్ కుమార్, చిలుకూరు శ్యామ్, కొంగరి వెంకటరమణ, నక్క శివ, పోరాడి శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, యాదగిరి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆలయం శిల్పా అరణ్య వెంచర్ లో ప్రకృతితో విలాస జీవనం

- సామాన్య ప్రజలకు అందుబాటులో విల్లాలు
- ఆలయం రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కోట శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఆలయం శిల్పా అరణ్య వెంచర్ లో ప్రకృతితో విలాస జీవనం సాధ్యమని హైదరాబాద్ సమీపంలో సామాన్యుడికి అందుబాటులో ఆలయం రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తక్కువ ధరకే విల్లాలు అందిస్తున్నామని ఆలయం రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కోట శ్రీనివాసరెడ్డి తెలిపారు. నిన్న ఖమ్మంలో సివిఆర్ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 112 ఎకరాలు విస్తీర్ణం 447 ఫార్మ్‌హౌస్ ప్లాట్లు ప్లాట్ సైజులు కస్టమర్ల అవసరానికి తగ్గట్టుగా హైదరాబాద్ నుండి సులభ రాకపోకలు మన్నెగూడ ( చేవెళ్ల %-% వికారాబాద్ హైవే) ఈకో లగ్జరీ లివింగ్ కాన్సెప్ట్ ఆర్గానిక్ ఫార్మింగ్ గ్రీన్ లివింగ్ సోలార్ రేన్ వాటర్ హార్వెస్టింగ్ వాకింగ్ సైక్లింగ్ ట్రాక్స్ కమ్యూనిటీ ఫెస్టివల్స్ ఈవెంట్స్ పచ్చని వాతావరణం నిర్మలమైన గాలి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆలయం రియాల్టీ మరో ప్రాజెక్ట్ సంగారెడ్డి సమీపంలో హైదరాబాద్ నగరం ని ఆనుకొని అతి తక్కువ ధరలో విల్లాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈనెల 28 న పలు ప్రాజెక్టులకు సంబంధించిన మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదులో సొంత విల్లా కావాలంటే సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండే విధంగా ఆలయం రియాల్టీ ప్రాజెక్టులలో రూపకల్పన చేశామని ఖమ్మం జిల్లా చెందిన వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయం రియాల్టీ కంపెనీ ప్రతినిధులు సీనియర్ పిఆర్వో ఎన్ గౌరీ శంకర్ సేల్స్ జనరల్ మేనేజర్ కే శివ పణి విజయ్ ప్రకాష్ యార్లగడ్డ కిరణ్ షేక్ లాల్ జాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మైనార్టీ శాఖ మంత్రి లక్ష్మణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు

- ఖమ్మం జిల్లా మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ బాయ్
- బాగా వెనబడిన దూదేకుల కులస్తులకు కు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచింది



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** సీఎం రేవంత్ రెడ్డికి మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత దూదేకు సంఘం జిల్లా నాయకులు టెలిఫోన్ కమిటీ అడ్వైజరీ మెంబర్ షేక్ ఇమామ్ బాయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన మరియు రేవంతన్న కా సహారా పథకాలు ప్రవేశపెట్టడం హర్షణియమని సమాజం ఆర్థికంగా బాగా వెనకబడిన దూదేకుల కులాన్ని ప్రోత్సహించే విధంగా ప్రత్యేక స్కీములు పెట్టినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# శంకర్పల్లిలో బతుకమ్మ సంబరాలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్పల్లి మున్సిపల్ లో 13 వ వార్డులో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మహిళలు చిన్నారులు రకరకాల పూలతో బతుకమ్మ ను పేర్చి బతుకమ్మ ఆడారు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిస్తామని మహిళలు తెలియజేశారు.

# మద్యం సేవించొద్దని భార్య మందలించడంతో... భర్త ఆత్మహత్య



**బాలానగర్, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** మద్యం సేవించొద్దని భార్య మందలించడంతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలానికి చెందిన వడ్డే సంతోష్ (23), భార్య శృతికి గత ఏడు నెలల క్రితం వివాహం జరిగింది. జీవనోపాధి నిమిత్తం వారు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో స్థిర పడ్డారు. సంతోష్ కొద్ది రోజులుగా మద్యాన్ని సేవిస్తున్నాడు. ఈ క్రమంలో తరచూ ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలైయ్యాయి. ఈ క్రమంలో శనివారం రాత్రి సంతోష్ మద్యం సేవించి ఇంటికి రాగా, దీంతో అతడి భార్య మద్యం తాగొద్దని గట్టిగా మందలించింది. దీంతో రాత్రంతా వారిద్దరికి వాగ్వాదం జరిగింది. మరుసటి ఉదయం తెల్లవారుజామున సంతోష్ ని నిద్రలేపుదామని గది తలుపులు తట్టగా, ఎలాంటి స్పందన లేకపోవడంతో ఇరుగుపొరుగువారు, పోలీసుల సహాయంతో తలుపులు బద్దలుకొట్టి వెళ్ళి చూడగా, సంతోష్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేల్లాడుతూ కనిపించాడు. భార్య శృతి ఇచ్చిన పిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# పండుగ పూట విషాదం.. విద్యుత్ షాక్ తో బాలుని మృతి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** విద్యుత్ షాక్ తగిలి బాలుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిననెమిల ఎక్స్ రోడ్డులో ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిననెమిల గ్రామానికి నిమ్మరబోయిన జీవన్(15) ఆదివారం చిననెమిల ఎక్స్ రోడ్ వద్ద డిజె సౌండ్ నిర్వహించడానికి కూలి పనికి వెళ్లగా, డిజె సౌండ్ బాక్స్ పై పట్టా కప్పడానికి పైకి వెళ్లగా 11 కెవి విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పండగ పూట విషాదం నెలకొనడంతో చిననెమిలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడిన బాపూజీ

- ఘన నివాళులు అర్పించిన శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ సభ్యులు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడిన ఘనత శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి దక్కుతుందని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ సభ్యులు రాపోలు సత్యయ్య, కాశీగారి యాదగిరిలు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవన ఋషి కాలనీలో శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. సంఘ ప్రతినిధులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాపోలు సత్యయ్య, కాశీగారి యాదగిరిలు మాట్లాడుతూ.. బాపూజీ తెలంగాణ కోసం జీవితాంతం పోరాడారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధనలో ఆయన చూపిన త్యాగం, ధైర్యం, క్రమశిక్షణ ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచిపోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కొంపల్లి జగదీష్, సామల యాదయ్య, దొంత రాజు, యంజాల మహేష్ రాజ్, కోట శ్యాం, గంజీ రాజు, ఇప్పల పల్లి చిరంజీవి, బిర్రు రాధా కృష్ణ, సిద్దిరాల రాజ్ కుమార్, వాడిగాచర్ల మల్లేష్, ఏర్వ మహేష్, దస పతి బిక్షపతి, శ్రీనివాస్, బందారి యాదయ్య,సిరిసిల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**పెత్తర అమాస బతుకమ్మ పండుగ సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వెంకట సాయి ఎన్ క్లేవ్ కాలనీలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ మరియు కాలనీ మహిళలు - (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**





# మునుగోడులో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- ఆకట్టుకున్న మాజీ సర్పంచ్ బతుకమ్మ
- తీరొక్కపాటలతో బతుకమ్మ ఆడిన మహిళలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆడారు..మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు పేర్చిన బారి బతుకమ్మ ఆకట్టుకుంది. శివాలయంలో, భక్త మార్కండేయ దేవాలయములో మహిళలు బతుకమ్మలతో పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఆడారు.. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ ఫోటోతో ఉన్న ప్లెక్సీ చింపివేతపై బిజెపి నేతల ఫిర్యాదు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద, దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు అవమానకరంగా చింపివేయడంపై బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. సీసీ కెమెరాల రికార్డులను పరిశీలించి నిందితులను గుర్తించి, చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉందని నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు కొంతం ప్రకాష్ రెడ్డి నవారు శ్రీనివాస్ రెడ్డి మంగపతి నాయక్ కిరణ్ రాజ్ పవన్ పటేల్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక చిహ్నమైన బతుకమ్మ పండుగలో భాగంగా జిల్లెలగూడకు చెందిన అర్కాల కృతిక, అర్కాల సాస్రిత, అర్కల మీనారెడ్డి లు మొదటి రోజు ఎంగిలి పూవ్వు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు.- (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

- మండల సువర్ణ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక సంబరాలు





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని ప్రగతి నగర్1 వార్డ్ మెంబర్ మండల సువర్ణ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ 1 లో వార్డ్ మెంబర్ మండల సువర్ణ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండల సువర్ణ మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పాటనాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, శారద, రాధిక, సహస్ర పటేల్, వనజ, తేజస్విని, సుమీల, వసంత మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సెయింట్ జార్జ్ ఆర్థోడాక్స్ చర్చి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల, చింతల్‌లోని సెయింట్ జార్జ్ ఆర్థోడాక్స్ చర్చి తన 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ జూబ్లీ వేడుకల్లో భాగంగా సమాజ శ్రేయస్సును ప్రోత్సహించే ఉద్దేశంతో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌తో కలిసి ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. సుమారు 150 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో ఆరోగ్య పరీక్షలైన ఎత్తు, బరువు, బీఎంఐ, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, హిమోగ్లోబిన్, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, దంత పరీక్షలు, ఈసీజీ వంటి అనేక రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అంతేకాకుండా వైద్యులు ఉచిత వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా ఉచిత మందులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి కూడా భారీగా స్పందన లభించింది. అనేకమంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమయ్యారు. ఈ కార్యక్రమం చర్చి గత 25 సంవత్సరాలుగా సమాజానికి అందిస్తున్న సేవలను, నిబద్ధతను తెలియజేస్తుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చర్చి కమిటీ సభ్యులు తెలిపారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సమాజానికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని పేర్కొంది. ఈ కార్యక్రమం ద్వార సమాజంలో సమిష్టి స్ఫూర్తిని, ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహనను పెంపొందించేందుకు దోహదపడిందన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులను అందజేసిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బాలాజీ ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం వారి కార్యాలయానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు నూతన హెల్త్ (ఆరోగ్య భద్రత) కార్డ్స్ ను ఆయన చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగరవేసి కార్మికులకు వ్యక్తి గత భద్రత, తగిన జాగ్రత్తలు తీసుకుంటు భవనాలు నిర్మించాలని సూచనలు చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ భవాని శ్రమ శక్తి భవన నిర్మాణం అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక అధ్యక్షుడు బాలాజీ, వ్యవస్థాపక అధ్యక్షుడు నాగప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీను, డాకురి అక్కిరెడ్డి, మల్లేష్,గడ్డం సునీల్, నరసింహ, బుల్లెట్ రాజు, ఆగం రెడ్డి, చంద్రయ్య, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి ఆశయాలను సాధించాలి

**చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య**



**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సాధించాలని చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య పిలుపునిచ్చారు. చండూరు చౌరస్తాలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడిగిరి బాబు, కోమటి వీరేశం, రావిరాల నగేష, పున్న ధర్మేందర్,గంజి శ్రీనివాసు, జూలూరు శ్రీనివాసులు, రాపోలు సత్యనారాయణ, తిరందాసు శ్రీను,రాపోలు వెంకటేశం, కర్నాటి శ్రీనివాసులు,చిట్టిప్రోలు వెంకటేశం, రావిరాల శ్రీను, పులిపాటి గోపయ్య, తిరందాసు గోపయ్య,కోమటి ఓంకారం,రాపోలు సత్తయ్య, ఏలె సుధాకర్, ఆనందపు వీరేశం,రాపోలు ప్రభాకర్, చెరుపల్లి కృష్ణ, చిలుకూరి అశోకు,రాపోలు జగదీష్, గంజి గంగాధర్, గంజి బిక్షం, చిలుకూరి మణికుమార్, గంజి అశోక్,నందు, రవి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కోట్లాధి రూపాయలతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నాం

- ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నాం
- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీ అభివృద్ధి కోసం కోట్లాధి రూపాయలను వెచ్చించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో శివసాయినగర్ కాలనీ వాసులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి చేయాల్సిన పనులను ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సానుకూలంగా స్పందించి వెంటనే కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర కు ఫోన్ చేసి జరగవలసిన అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్స్ వేసి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్పొరేషన్ అభివృద్ధిలో భాగడంగా ఒక్క సంవత్సరంలోనే ఇప్పటికే వంద కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. బండ్లగూడ కార్పొరేషన్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలోనే గొప్ప కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బహుబలి వినయ్, రాజేష్, భరత్, హేమంత్, రాధిక, రేణుక, రజిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

- విజేత టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ కె.జయరాజ్
- ఘనంగా విజేత టాలెంట్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

**గండిపేట(క్రైం మిర్రర్):** బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని విజేత టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ కె.జయరాజ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడ విజేత టాలెంట్ స్కూల్‌లో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ కె.జయరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వివిధ రకాల పూలను తీసుకువచ్చి చూడచక్కనైన బతుకమ్మలను తయారు చేశారు. చిన్నారుల నృత్యాలు, బతుకమ్మ స్పెషల్ సాంగ్స్ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాటేదాన్ ఇండస్ట్రీయల్ ఏరియాలో అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు.?







- అడ్డుకునేందుకు మోరాయిస్తున్న అధికారులు
- పత్రికల్లో కథనాలను సైతం పక్కన పెట్టిన అధికారులు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు


**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ ఇండస్ట్రీయల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో స్థానిక ప్రజలు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టే వారికి అధికారులు సహాయ సహకారాలను అందిస్తూ అన్ని విధాలా మేలు చేస్తున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. అయినా ఈ విషయం ఉన్నతాధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం స్థానికంగా తీవ్ర చర్చకు దారి తీస్తుంది. అయితే ఈ విషయంపై ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తే అధికారులు మాట దాటవేస్తూ తప్పించుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా ఐలా జోనల్ కమిషనర్ కవిత సైతం ఈ విషయంలో మౌనంగా ఉండడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని కాటేదాన్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో మున్సిపల్ విభాగం పనిచేస్తుందా అనే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. బహుళ నిర్మాణాలు భారీ షెడ్లు సెల్లార్లను నిర్మిస్తున్న అధికారులు ఆ వైపుగా కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు అనుమతులు లేకుండా సెల్లార్లను తవ్వడం, అక్రమంగా కట్టడాలను చేపట్టినా అధికారులు మౌనంగా ఎందుకు ఉంటున్నారనేది ప్రశ్నగా మారింది. అయితే ఇలాంటి బహుళ నిర్మాణాలకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పాడేలా అధికారుల వ్యవహార శైలి ఉంది. ఈ విషయంపై స్థానికంగా ఎన్ని ఫిర్యాదులు వచ్చిన అధికారులు మాత్రం మౌనం వీడటం లేదంటూ ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయంలో అధికారులు చొరవ చూపి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

**స్పందించడంలో అధికారుల వైఫల్యం...**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కాటేదాన్ ఇండస్ట్రియల్ ఏరియా ఎంతో పెద్దది కాగా ఈ ఇండస్ట్రియల్ పరిధిలో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అయితే స్థానికంగా అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలు రోజురోజుకు పెచ్చు మీరుతున్నాయి. ఈ విషయంలో అధికారులు మౌనంగా ఉండడం చూస్తుంటే పలు అనుమానాలకు రావిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఐలా అధికారులు పట్టించుకోవడంలో మౌనంగా ఉండటంతో మామూళ్లకు లొంగి అధికారులు అక్రమ నిర్మాణాలను లొంగిపోతున్నారని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న శ్రీచైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలి

- రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చరణ్‌గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఆదివారం కూడా తరగతులు బోధిస్తున్న శ్రీ చైతన్య కళాశాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చరణ్‌గౌడ్ అన్నారు. మణికొండ శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఆదివారం కూడా కళాశాలకి రావాలని ఒత్తిడి చేస్తున్నారు. లేదంటే ప్రాక్టికల్స్‌లో మార్కులు తగ్గిస్తామని బెదిరిస్తున్నారన్నారు. విద్యార్థులను ఒత్తిడికి గురి చేసేత సహించేది లేదన్నారు. ఆదివారం కూడా క్లాసులు బోధిస్తూ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థులను ఒత్తిడికి గుర్రై మానసికంగా ఇబ్బంది పడుతున్నారని విద్యార్థులు తమకు ఫోన్ చేసి ఏడుస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాయి, కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మినగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి చేయాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. లక్ష్మినగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు పనులను ఆదివారం ఆయన స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌కు పలు సూచనలు, సలహాలు అందించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. నాలుగు కాలాల పాటు ప్రజలకు అందుబాటులో ఉండేలా పనులను చేయాలన్నారు. కాంట్రాక్టర్ త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినగర్ మాజీ ప్రెసిడెంట్ మల్లికార్జున్, నాయకులు సి.బీరప్ప, డి.కృష్ణ, పి.శ్రీనివాస్, మాధవ్, ప్రవీణ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# బుద్వేల్‌లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్‌లో ఎంగిలి బతుకమ్మ సంబరాలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. వాడవాడలో బతుకమ్మ పండుగ సంబరాలు మహిళలు సంతోషంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మను చేసి నా బతుకమ్మ నీవేనమ్మా అంటూ ఆటలాడుతూ పాటలు పాడుతూ మహిళలు సంబరాలు చేసుకున్నారు. ఏడాదికి ఒకసారి వచ్చే ఈ బతుకమ్మ పండగను మేము మరువలేమని మహిళలంతా ఒక చోట ఐక్యమై ఆటలతో పాటలతో బతుకమ్మ ఆటలాడుతూ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు.

## నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లిలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పూలను తీసుకువచ్చి అందంగా బతుకమ్మలను తయారు చేశారు. మహిళలు, యువతులు కేరింతలు కొడుతూ బతుకమ్మ సంబరాలను వైభవంగా నిర్వహించుకున్నారు. డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సంబరపడ్డారు.

# అల్కాపూర్ ఎంజీ పార్కులో బతుకమ్మ వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్‌లో గణేష్ మండలి, ఏటిఆర్‌డబ్ల్యుఏ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఎంజీ పార్కులో ఘనంగా జరిగాయి. మహిళలు భారీ బతుకమ్మలను తీసుకువచ్చి అందంగా పూలతో పేర్చి పార్కులోకి తీసుకువచ్చి బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆటలు ఆడుకున్నారు. మహిళలు, యువతులు కేరింతలు కొడుతూ సంబరపడ్డారు.



# ధరణి లొసుగులు..పన్నెండు ఎకరాలకు పంగనామాలు..!?


Image credit: Bloomberg

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** రాజుల సొమ్ము రాళ్ళపాలు అనే పదానికి, అర్ధంగా నిలిచింది ఆకుల రాజయ్య భూములు..!? పట్టాలో పేరు ఉన్నా భూమి ఎక్కడో తెలియని రైతులు, రెండు ధఫాలుగా లాభం పొందారు..!? వ్యవసాయమే ఆధారంగా బ్రతికే రైతులు, పది సార్లు అయినా లాభపడటంలో ఎవరికీ ఇబ్బంది లేనప్పటికి.. పేద ప్రజలే పెట్టుబడిగా, ప్రజలే నాకు ముఖ్యమనే బూటకపు మాటలతో, రోజులు దాటవేస్తున్న నేతల అవినీతిపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు..!? ఈ క్రమంలో ధరణి పుణ్యమా అంటూ, రైతులకేమో కానీ, నేతల చొక్కాలకు గంజి పెట్టినట్లుగా మారింది గత ప్రభుత్వంలో..!? మొదట రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులు, మ్యూటేషన్ చేసుకోకపోవడంతో, తిరిగి రైతుల పేర్లు ధరణిలో రావడంతో, ఒకపక్క అధికారులు, మరోపక్క దళారుల పంట ఆ రోజుల్లో మెండుగా పండిందనే చెప్పుకోవాలి..!? స్లాట్ బుక్ అవుతే చాలు రిజిస్ట్రేషన్ చేస్తామని అధికారులు చెప్పడంతో, ఇక దళారుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.!? ఎకరానికి ఇంత అని మార్జింగ్ పెట్టుకోవడం, అవసరం అయితే రైతులకు, ఏదో ఒక కథ చెప్పి బెదిరించడంతో, దళారుల పని సులువుగా మారేది..!? ఈ క్రమంలో ధరణిలో పేరు నమోదు కానీ ఒక రైతు పేరు, మండలంలో ఓ నేతకు కలిసి వచ్చింది..!? ధరణిలో కనపడకుండా పోయిన పేరు, మా వాళ్లదే అంటూ.. దానికి పలు రకాల నకిలీ డాక్యుమెంట్స్ తయారు చేసి, రెవెన్యూ పహాణిలలో పేర్లను ట్యాంపరింగ్ చేసి, ఆ భూమి తమదేనని చివరికి అన్ని దస్త్రాలు తయారు చేసి, ఫైల్ మూవ్ చేశారు..!? అప్పటి జిల్లా కలెక్టర్ కూడా, అప్పటి నాయకులు చెప్పిన విధంగా నడుచుకోవడంతో నకిలీ కాస్త, ఒరిజినల్ గా మారిపోయింది..!? పన్నెండు ఎకరాల సమతల భూమిని, పైరవీలతో చౌకగా కొట్టేసి, రెవెన్యూ రికార్డులను కూడా దగ్గరుండి ట్యాంపరింగ్ చేయవచ్చని నిరూపించాడు ఆ నాయకుడు..!? మండలంలో ద్వంద రాజకీయాలు ఉన్న ఆ గ్రామంలో, చేసింది కొంత మాత్రమే అయినప్పటికీ, ట్యాంపరింగ్ చెయ్యటం మాత్రం..చట్ట విరుద్ధమని అంటున్నారు మండల ప్రజలు..!? ధరణి లెక్క ప్రకారం, స్లాట్ బుక్





అయిన తరువాత రైతు ఎవరికైనా భూమిని కొనుగోలు చేసుకునే హక్కు కలదు.. కానీ దానికి భిన్నంగా ఆ నాయకుడు, రెవెన్యూ అధికారులను చెప్పు చేతల్లో పెట్టుకొని రికార్డులను తారుమారు చెయ్యడంపై అనేక అనుమానాలకు దారి తీస్తుంది..!? రాజయ్య భూములపై ఎన్ని వార్తలు వచ్చినప్పటికి, వాటికి భిన్నంగా ఉన్న ఈ సమస్య మండలంలో చర్చనీయాంశంగా మారింది..!? జడ ఉన్న మనిషి కొప్పు ఎలా అంటే అలా తిప్పినట్లు, అప్పటి అధికారం అవినీతికి అక్కరకు వచ్చిందని అనుకుంటున్నారు..!? మళ్లీ ఈ భూములపై పైరవీలు మొదలైనట్లు, అధికారులు ససేమిరా అంటున్నారని వినికిడి..!?ఈ అవినీతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికి విచారణ అవసరమని స్థానికులు కోరుకుంటున్నారు..!? పూర్తి వివరాలతో అవినీతి అధికారులపై, జరిగిన సంఘటనపై మరో క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా మీ ముందుకు..

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**

# మహిళలు, యువతుల కోలాహలం...

### ఆనందంగా ఎంగిలిపూల బతుకమ్మ



**గండిపేట : ( క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బతుకమ్మ వేడుకలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం వాడ వాడలో రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు కనిపించాయి. ఇంటి ముందు మహిళలు అలికి ముగ్గులు పెట్టి పీట పై బతుకమ్మలను ఏర్పాటు చేశారు.ప్రత్యేకంగా ఎంగలి పూల బతుకమ్మ అంటూ పూజలు చేశారు.అనంతరం అందరు కలసి జానపద పాటలలో ఆడారు.బుద్వేల్ లోన ఎంగిలి బతుకమ్మ సంబరాలను వీధి వీధిలో మహిళలు ఆనందంగా నిర్వహించారు. మార్కండేయనగర్ లో, బాబుల్ రెడ్డి నగర్,కాటేదాన్, శివరాంపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్, హైదర్ గూడ, పాండురంగానగర్, మైలార్ దేవ్ పల్లి, తదితర ప్రాంతాలలో బతుకమ్మఆటను మహిళలు సంతోషంగా జరుపుకున్నారుద. తీరక పువ్వుతో బతుకమ్మను చేసి నా బతుకు నీవేనమ్మా అంటూ ఆటలాడుతూ పాటలు పాడుతూ సంబరాలు చేసుకున్నారు. ఏడాదికి ఒక్కసారి వచ్చే ఈ బతుకమ్మ పండుగను మేము మరువలేమని మహిళలంతా ఒకచోట ఐక్యమై ఆటలతో పాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమాలలో పగిడిమర్రి ఉమాదేవి, పాపిశెట్టి నిర్మల, పిసికె వాణి, గుడాడి ప్రసన్నరెడ్డి, పాపిశెట్టి అపర్ణ, సురేఖ, పగిడిమర్రి విజయ, జి. బబిత, గద్దె పద్మ, అవ్వారి సావిత్రి, బి.వెంకటేష్ ,పి. చాముండేశ్వరి,వైశాలి, సోని,రేకుల లావణ్య, ఇందు, మాలతీదేవి, పగిడాల సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మున్సిపాలిటీ లోని పద్మావతి కాలనీలో ఆదివారం భవనాఋషి యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫ్లెడ్ లైట్లు అమర్చి, డీజే పెట్టారు, మహిళలు, యువతలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల కోసం 2 కోట్లు – ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పాలాభిషేకం

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 21:** మిర్యాలగూడ స్థానిక రాజీవ్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.రైతుల సంక్షేమం కోసం తన పెద్ద కుమారుడి పెళ్లి రిసెప్షన్ రద్దు చేసి, ఆ నిధులను 2 కోట్ల రూపాయల చెక్కుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయడం గొప్ప నిర్ణయమని పేర్కొంటూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని లక్ష మంది రైతులకు ఒక్కొక్కరికి ఉచిత యూరియా బస్తా అందించాలన్న ఎమ్మెల్యే నిర్ణయం రైతు సంక్షేమానికి మేలని అజారుద్దీన్ అన్నారు.సామాజిక సేవలతోనే ప్రజల ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ప్రతి యువకుడికి ఆదర్శం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, రమేష్ నాయక్, షేక్ అబ్దుల్లా, వెంకటేష్ గౌడ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సికిందర్, బంటు శ్రీనివాస్,



జిల్లా ఉపాధ్యక్షుడు ఆరీఫ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సతీష్ నాయుడు, భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జాస్తి అమర్ చౌదరి, మండల అధ్యక్షులు వినయ్, వేణు, మహేష్, చింతకాయల సురేష్, యూత్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ చారి, ఇమ్రాన్, చంటి, చిన్న రాజు, తేజ, ప్రశాంత్ రెడ్డి, గిరి, వంశి నాయక్, జాని తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా నికి ప్రతీక బతుకమ్మ : రమాదేవి



**కోదాడ సెప్టెంబరు 21( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు మున్సిపల్ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలను పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల బతుకమ్మ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు బతుకమ్మ సంబరాలలో మొదటి రోజు ఎంగిలి బతుకమ్మ సందర్భంగా పట్టణంలోని ఉన్న 35 వార్డుల నుండి మహిళలు పెద్ద ఎత్తున తీరొక పూలతో బతుకమ్మలను పేర్చుకొని పట్టణ పురవీధులలో ఊరేగింపుగా ప్రాంగణానికి చేరుకొని బతుకమ్మలను ఒకచోట పేర్చి పూజించి బతుకమ్మ పాటలు పాడుకుంటూ ఆడినారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ బతుకమ్మ ఉత్స వాలతో పాటు దేవి శరన్నవరాత్రి ఉ త్సవాలను పట్టణ ప్రజలు ఐక్యతతో ప్రశాంతవాతా వరణంలో జరుపుకోవాలని సూ చించారు. ప్రకృతిని ఆరాధిస్తూ జ రుపుకునే బతుకమ్మ పండుగ ఖండాంతరాలకు వి స్త రించిందని తెలిపారు. బతుకమ్మ సంబరాల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు పోరాడి సాధించిన తెలంగాణలో బ తుకమ్మను అధికారికంగా నిర్వహిం కునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్య మంత్రి కేసీఆర్ కె దక్కు తుందన్నారు. ఆనాటి నుంచే బతు కమ్మ పర్వదినాన్ని అధికారికంగా జ రుపుకుంటున్నామన్నారు. అందు లో భాగం గానే ప్రతి బతుకమ్మ పం డుగకు రాష్ట్రవ్యాప్తంగా ఆడపడు చులకు పెద్దన్నగా బతుకమ్మ కాను కగా చీరలు పంపిణీ చేసి తెలంగాణ మహిళల పట్ల కెసిఆర్ కు ఉన్న ఆదరాభిమానాలను చాటుకున్నార ని గుర్తు చేశారు. కెసిఆర్ హయాం లో ప్రతీ ఏడాది ఆడపడుచులం ద రికీ బతుకమ్మ చీరలు అందించామ న్నారు. కాంగ్రెస్ వచ్చింది బతుకమ్మ చీరలు కాటికి చేరినట్లుదని, గత ఏడాది చీ రలు ఇస్తున్నామని ఆశపెట్టి మ హి ళల ఆశలు ఆవిరి చేశారన్నారు. ఈ ఏడాదైనా ఇస్తారో లేదో అని ఎదురు చూస్తున్నారని ఆడపడుచులకు ఇ చ్చే చీరల్లో కూడా ఇంత నిర్లక్ష్యం స రికాదన్నారు. ఏదిఏమైనా పండుగ లను ప్రశాంత వాతావరణంలో జరు పుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలంద రికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్న వరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# పండుగ రోజు విషాదం

**విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి**



మద్దిరాల క్రైమ్ మిర్రర్ మద్దిరాల మండలం చిన్న నమిల గ్రామానికి చెందిన నిమ్మరబోయిన జీవన్(16) కరెంట్ షాక్ తో మృతి చెందాడు బతుకమ్మల కోసం ఏర్పాటుచేసిన డీజే బాక్స్ మీద వర్షం వస్తుండడంతో కవర్ కప్పే ప్రయత్నంలో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినాడు పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది.

# మార్కెట్ ఆరోపణలు నిరాధారం -కాంగ్రెస్ సవాల్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 21:** మిర్యాలగూడలో యూరియా అక్రమ విక్రయాలపై బీజేపీ నేతల ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డికి సవాల్ విసిరారు.ఏ రైతు బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేశాడో దమ్ముంటే నిరూపించాలి అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.ఆదివారం రాజీవ్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్)పై వర్షిత్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారం, అర్ధరహితమని తేల్చిచెప్పారు. “మిర్యాలగూడ యూరియా అక్రమ విక్రయాల హబ్ అనడం హాస్యాస్పదం. 200 కోట్లు అర్జించారని అంటున్నారు... ఎన్ని లారీలు అమ్మితే అంత డబ్బు వస్తుంది?” అని ఆయన ప్రశ్నించారు.అలాగే నాగార్జునసాగర్‌కు యూరియా తరలించారన్న ఆరోపణలను కూడా కొట్టి పారేశారు.మాజీ మంత్రి కె.జానారెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిలపై చేసిన వ్యాఖ్యలు అసత్యప్రచారం తప్ప మరేమీ కావు. ఆరోపణలు చేసేవాళ్లకు నిజంగా దమ్ముంటే యూరియా తీసుకొచ్చి రైతులకు ఎందుకు ఇవ్వలేరు?” అని వేణుగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.బీఎల్ఆర్ రైతు క్షేమానికే కట్టుబడి పని చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో యూరియా కేటాయించలేక రైతులను ఇబ్బందులకు గురి చేసింది. రైతులు డబ్బు వెచ్చించి కొనుగోలు చేయాల్సి వచ్చిందని, పైగా వారిపైనే బీజేపీ నేతలు ఆరోపణలు చేయడం తగదు అని ఎంపిటీసీ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి విమర్శించారు.ఆయన మాట్లాడుతూ..ఇది అవకతవకలకోసం కాదు, రాజకీయ లబ్ధికోసం చేస్తున్న ఆరోపణలే. నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పక మానరు అని హెచ్చరించారు.సమావేశంలో సీనియర్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, పగిడి రాంలింగయ్య, చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, గోదాల్ జానకిరాం రెడ్డి, గంధం రామకృష్ణ, పైడిమర్రి నర్సింహరావు, రమేష్ నాయక్, షేక్ అజారుద్దీన్, సికిందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

